పల్లవి. స్వరము సుస్వర మైన సంగీతమే!
వరముగ దొరకగ శ్రావ్యమగు కంఠము! ॥స్వరము॥

అనుపల్లవి. హరి కీర్తన యందు హృద్యముగ పొంగిన,
ఔర! యది గాదే వినువారి భాగ్యము. ॥స్వరము॥

1. ఇల లోన యందరికి కంఠములు యున్నా,
కల రవము వంటి కమ్మని కంఠముతో,
ఆలాపన చేసి అలరించు వరము,
వేలలో కొందరికే దొరకెడి భాగ్యము. ॥స్వరము॥

2. మాధుర్య వీణయై మాటలు వెలువడ,
శ్రోతల ఎదలోన అమృతము నిండగ,
సుధ లొలుకు సుమధుర స్వరములు చేసెడి,
మాధవ కీర్తనే మహిలోన భాగ్యము. ॥స్వరము॥

3. మురళి గానముతో మధురముగ కలిసి,
పరవశము నొందుచూ పరవళ్ళు తొక్కగ,
తిరువేంకటేశుని తత్వము పాడెడి,
స్వరము అరుదుగ దొరకు మహభాగ్యము. ॥స్వరము॥

**రమాకాంతరావు చాకలకొండ** **సోమవారం, 07 అక్టోబర్ 2013**